జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5



## మంత్రి తుమ్మల చొరవతో..కోయచలక – కోటపాడు రహదారి – మైనర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి

- మాట అంటే తప్పని నాయకుడు మంత్రి తుమ్మల
- అభివృద్ధి బాటే తన లక్ష్యంగా...



**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయచలక – కోటపాడు మధ్య తారు రోడ్డు గతంలో భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగిపో వడంతో

మిగతా 2 లో...




# రాజీ మార్గమే... రాజ మార్గం

- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు
- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం...
- జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో

మిగతా 2 లో...





# ఖమ్మంలో గోయాజ్ లక్సరీ జ్యూవెలరీ ప్రారంభం

**ఖమ్మంలో గోయాజ్ లగ్జరీ సిల్వర్ జువెలరీ షోరూం ప్రారంభించిన ప్రముఖ నటి భాగ్యశ్రీ బోర్స్**

2 లో...



## జిడిపిపల్లి మామిడితోటలో ...
# భారీగా ఇసుక డంపు...

**కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గత ఆరు మాసాలుగా మామిడి తోటలో భారీ స్థాయిలో ఇసుక డంపింగ్ చేస్తూ జీరో వ్యాపారానికి పాల్పడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి బోర్డర్ రూపంలో కట్టవలసిన శిస్తును సైతం వ్యతిరేకిస్తూ తనకున్న పలుకుబడితో కల్లూరు మండల అధికారులను

మిగతా 2 లో...



**కళ్యాణ్ లక్ష్మి సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా..**

## ఆడబిడ్డలకు అండగా...
# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం...

**కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు అండగా నిల బడ్డ ఏకైక ప్రభుత్వం అని సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం కల్లూరు మున్సిపా లిటీ పరిధిలోని రైతు వేదికలో



మిగతా 2 లో...

## ఖమ్మంలో గోయాజ్ లక్సరీ జ్యువెలరీ ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్,గోయాజ్,ఇప్పుడు తెలంగాణ,ఖమ్మంలో దాని 14వ స్టోర్ ను ప్రారంభిస్తోంది.అభినేత్రి మిస్.భాగ్యశ్రీ బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది.గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది.ఖమ్మం స్టోర్ ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41కి ప్రముఖ నటీమణి మిస్. భాగ్యశ్రీ బోర్స్ గారు ప్రారంభించారు.ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది.మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది.మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయాజ్, సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు,అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది.₹1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹50,000 విలువైన ఎంపిక చేయబడిన డిజైన్లు సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.₹50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹25,000 విలువైన ఎంపిక చేయబడిన డిజైన్లు సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.₹25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.గోయాజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ ను అనుభవించండి!

## మంత్రి తుమ్మల చొరవతో.. కోయచలక – కోటపాడు రహదారి – మైనర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి





(మొదటి పేజీ తరువాయి...)

రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో పాపటపల్లి, చిమ్మపూడి సహా పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులు గుంతలతో అధ్వానంగా మారడంతో వానాకాలంలో రైతులు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, వాహనదారులు వేరే రోడ్డు మార్గాన పోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డ ఏర్పడింది.ఈ దారిలో ప్రయాణించాలంటే స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అప్పుడప్పుడు వాహనాలు అదుపుతప్పి కిందపడిన సందర్భాలున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చొరవ తీసుకొని మైనర్ బ్రిడ్జి పునఃనిర్మాణం, రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. శంకుస్థాపన చేసి ప్రారంభించిన పనులు పూర్తయ్యాయి. కొత్తగా డాంబర్ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరమయ్యాయి. గ్రామ ప్రజలు, వాహనదారులు ఈ సదుపాయం అందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. "మాట అంటే తప్పని నాయకుడు, అభివృద్ధి బాటే తన లక్ష్యంగా నిరంతరం ప్రజాసేవకై కృషి చేస్తున్న నాయకుడు మంత్రి తుమ్మల, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల అభిమాన నాయకుడు,నీతి నిజాయితీ నిరాడంబరత కలిగిన, ప్రజా సేవకుడు ప్రజా సేవకుడిగా నిలబడ్డారు. నాలుగు గ్రామాల ప్రజలందరం ఆయనకు రుణపడి ఉంటాము" రోడ్డు మరమ్మతుల పనులకు చేయిండం పట్ల ప్రజలు, వాహనదారులు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజీ మార్గమే... రాజ మార్గం



(మొదటి పేజీ తరువాయి...)

సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు.భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం,డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు,ఇతర రాజీపడ్డదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు.కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖరరావు,ఎం.కల్పన,టి.మురళీమోహన్, కాసరగడ్డ దీప,బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ,వినుకొండ మాధవి, బి.నాగలక్ష్మి , అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు,మీడియేట ర్స్, న్యాయ వాదులు, క క్షిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిడిపి పల్లి మామిడి తోటలో భారీగా ఇసుక డంపు...

(మొదటి పేజీ తరువాయి...)

బురిడీ కొట్టించి రాత్రి వేళలో భారీగా ఇసుక డంపు చేస్తూ అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ లక్షల రూపాయలను ఆర్జిస్తున్నారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గంగ దేవబోయినపల్లి పల్లిలో గత ఆరు నెలలుగా ఇసుక జీరో వ్యాపారాన్ని అర్ధరాత్రి వేళలో కొనసాగిస్తూ లక్షల రూపాయల దండుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కట్టవలసిన శిస్తును ఎగనామం పెడుతూ కల్లూరు మండలంలోని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తనదైన శైలిలో ఒక మంత్రాల మరియు చనిపోయిన వారికి పిండ ప్రధానలు అయ్యగారు గా అవతార రూపంలో జీరో దందా ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంటి నిర్మాణాలకు ఇసుక తోలుతున్నామంటూ ఆ పేరుతో భారీ నుండి అతి భారీగా ఆంధ్ర నుండి ఇసుక లారీలను రాత్రి వేళలో మామిడి తోటలో ఇసుకను టిప్పర్లు ద్వారా డంపు చేస్తూ భారీగా ఇసుక వ్యాపారాలకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నా కొందరు అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న తరుణంలో అయ్యగారు చేస్తున్న ఇసుక వ్యాపారం అడ్డు లేదు అక్రమ వ్యాపారాన్ని ప్రశ్నించే వాళ్లకు నోట్లతో సమాధానం చెబుతూ జోరుగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు . ఈ వ్యాపారం గత ఆరు నెలల నుండి భారీగా మామిడి తోటలో ఇసుక డంపింగ్ చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ చేస్తున్నారంటూ స్థానికులు తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఈ అక్రమాలతో చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి అక్రమాలను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఆడబిడ్డలకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం...

(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో భాగంగా తెలంగాణ ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా మరియు షాదీ ముబారక్ పథకం మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా నిరుపేదలకు అండగా నిలబడి భరోసాగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అపురూప పథకాలకు నిదర్శనంగా నేడు కల్లూరు మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపికల తో పాటు శరవేగంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు ప్రజలు ఎంతో వేగవంతంగా పూర్తి చేస్తున్నారని ప్రభుత్వం అందించిన అభివృద్ధి పథకాలతో ప్రజలు ఆనంద ఉత్సవాల నడుమ పూర్తి చేస్తున్నారని ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యంతో పాటు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ విద్యుత్ సౌకర్యం , అందించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు, రైతు భరోసా, మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కల్లూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల యొక్క ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్క గ్రామంలో అభివృద్ధి చేయడం జరిగిందని, సత్తుపల్లి నియోజకవర్గంగా ఐదు మండలాల్లో ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయని ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుపేదలకు అభివృద్ధి పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మన ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిని ప్రజలు దృష్టిలో పెట్టుకొని రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు, సొసైటీల చైర్మన్లు సహా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి కి బహుమతి అందించాలని అన్నారు. నిరుపేదల జీవితాలలో వెలుగు నింపే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు ఎస్సై డి హరిత, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు, మమత మెడికల్ కళాశాల ప్రొఫెసర్ అండ్ హెచ్డీ ఆఫ్ న్యూరోసర్జన్ డిపార్ట్మెంట్ డాక్టర్ కే.జగదీష్బాబు

- లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తాం అనతికాలం లోనే అనేక సేవా కార్యా క్రమాలు నిర్వహించాం
- రానున్న రోజుల్లో పేదల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు, డాక్టర్ కే.జగదీష్బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని తాను భాద్యతలు స్వీకరించిన రెండు నెలల కాలంలోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్, మమత మెడికల్ కళాశాల ప్రొఫెసర్ అండ్ హెచ్డీ ఆఫ్ న్యూరోసర్జన్ డిపార్ట్మెంట్ డాక్టర్ కే.జగదీష్బాబు తెలిపారు.శనివారం ఖమ్మం నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమాజంలో అట్టగున్న వర్గాలకు చెందిన ప్రజలను, ఎలాంటి ఆధరణ లేకుండా పేదరికంలో మగ్గుతున్న వారిని ఆదుకునే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ముందుకు వెలుతుందన్నారు.ఈ ఏడాది జులై 6న తానే లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులుగా తాను భాద్యతలు స్వీకరించానని, ఆ రోజు నుండి తనతో పాటు లయన్స్ క్లబ్ సెక్రటరీ దుర్గా నాగేశ్వరరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి, డాక్టర్ బి.ఎస్ రావుల సహకారంతో సుమారు లక్షల రూపాయల విలువ చేసే సేవా కార్యక్రమాలను పట్టామన్నారు.వృద్ధులకు,విధ్యార్ధులకు, ఎలాంటి ఆధరణ లేని మహిళలకు అండగా ఉంటున్నామని అన్నారు. తమ సొంత డబ్బులతో క్లబ్ సభ్యులు,పెద్దల సహాయ సహకారలతో వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు.కృష్ణవేణి,మౌనిక అనే మహిళలకు రూ. 14 వేలతో కుట్టుమిషన్లను అందచేశామని,వైరాకు చెందిన పేద బిటెక్ విధ్యార్థిని చెరుకూరి నివేదితకు రూ.15 వేలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వి.సుమన్సాయికి రూ.7 వేలు అందించామని,నగరంలోని మైమ్మగుడి వద్ద నిరుపేదలకు అన్నధానం,నిత్యావసర సరుకులు,వికలాంగులకు వీల్చైర్లు అందించామన్నారు.పర్యావరణ పెరిరక్షణలో భాగంగా వంద మందికి జ్యూట్ బ్యాగులు, వినాయక చవతి సందర్భంగా 300 మట్టి గణపతులను పిపంణీ చేశామని,శ్రీరామకృష్ణా విధ్యాలయంలో రూ.70 వేలతో ఆట స్థలంను అభివృద్ధి చేశామన్నారు.మామిళ్లగూడెంలోని అంగన్వాడీ కేంద్రానికి ట్యూబ్ లైట్లు,చాపలు, బ్లాక్ బోర్డులను అందించామని, శాంతినగర్ ప్రభుత్వ కళాశాలకు రెండు ప్యాన్లు,విద్యార్ధులకు నోట్ పుస్తకాలు, పలు ఆసుపత్రిలోని ఆయాలకు,స్వీపర్లుకు చీరెలు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా సమాజంలో ఉపాధ్యాయులు,వైధ్యులు చేస్తున్న సేవలను గుర్తించి ఆయా రంగాలలో ఉన్న వారిని సన్మానించామన్నారు. భారత రత్న అవార్డు గ్రహీత మధర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా ఖమ్మం నగరంలోని జీవనా సంధ్యా వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్స్,పండ్లు, స్వీట్లు పంపిణీ చేశామన్నారు.రానున్న రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము ముందుంటామన్నారు.ఈ సేవా కార్యక్రమాలలో తనతో పాటు కే. విశ్వేశ్వరరావు, డాక్టర్ డి.పీ.సీ.రావు,కే.కృష్ణమూర్తి,అబ్దుల్ అలీమ్, ,వి.హనుమంతరావు,డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు,వి.వెంకయ్య, గెల్ల శ్రీరామ్,సోమశేఖర్, ఏ.గోవర్ధన్రావు, ఏ.గోవిందరావు,ఈ.శ్రీనివాసరావు,సుబ్బారావు, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాఘవరెడ్డి,గంజి.వీరస్వామి,కే.మల్లిఖార్జునరావు, ఏ.రాంబాబు తదితరులు పాల్గొన్నారని డాక్టర్ జగదీష్ పేర్కొన్నారు.

## వెగా జువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్ బాంకెట్ హాల్లో విజయవాడ వారిచే వేగా జువెలరీస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ విశిష్ట అతిథిగా శనివారం హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి పట్టడం దిన దిన అభివృద్ధి చెందటం ఎంతో అదృష్టమని, భవిష్యత్తులో సత్తుపల్లి ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు ఇక్కడ లభ్యం కావడం సులభమని అన్నారు. ప్రజలందరూ బయటికి వెళ్లి ఇబ్బందులు పడకుండా సత్తుపల్లి లోనే అన్ని సౌకర్యాలు ఉంటే వారికి సమయం,వ్యయం ఆదా అవుతాయని వేగా జ్యువెలరీస్ వారిని అభినందించారు. ఎగ్జిబిషన్ వారు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,చల్లగుళ్ల నరసింహారావు,కమల్ పాషా,ఫయాజ్, పిం గళి సామేలు,జీవన్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుతులారా రాణి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందల సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు ఉన్నారు.

## హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు ఇఫ్ట్ నాయకులు.



**కారేపల్లి, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** తమ సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, ఇఫ్ట్ నాయకులు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలో శాంతినగర్,మేకల తండా, రేలకాలపల్లి ఆశ్రమ పాఠశాలలు, మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల గర్ల్స్ హాస్టల్స్ వద్ద సమ్మె చేస్తున్న సమ్మె కేంద్రాలను కే. నరేంద్ర, భూక్య శివ నాయకులు సందర్శించి సమ్మెలో పాల్గొంటున్న హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ లో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ గా పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ కానీ, టైం స్కేల్ అమలు జరపడం గాని, ఇన్సూరెన్స్ సౌకర్యం గాని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు ఏమీ లేకుండా గిరిజనులకే ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ ఇవేమీ అమలు జరగడంలేదని కనీసం కార్మిక చట్టాల ప్రకారమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం లేదని ఈ కారణంగా ఈ విద్యా సంవత్సరం ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించే వారిని 2021లో జీవో నెంబర్ 64 తీసుకొని వచ్చి కొత్త పద్ధతిలో వేతనాలు చెల్లించడం వలన సగానికి సగం వేతనాలు తగ్గిపోతున్నాయని, ఇది కార్మికుల పట్ల ప్రభుత్వాల చిన్న చూపుకు శ్రమ దోపిడికి నిదర్శనమని అన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని విమర్శించారు. ఈ సమ్మె సందర్భంగా ఆయన ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బొమ్మల అనంత రాములు, నందియా, గురవమ్మ,శ్రీను, అనంత రాములు, నాగయ్య, కళావతి, బావ్ సింగ్, మత్రు,సారంగి,పద్మ,సరస్వతి, కళావతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు డిగ్రీ, పిజి,ఫార్మసి, బి.ఈడి,యం.బి.ఎ.,యం.సి.ఎ.,ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యాసంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ,విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్,మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ,డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## లింక్డ్ఇన్" పై యస్.బి.ఐ.టి. లో అవగాహనా సదస్సు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు వ్యక్తిగత ప్రోఫైల్ ను కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కళాశాలలో ఐలెర్న్ శిక్షణా సంస్థ వారిచే నిర్వహించిన అవగాహనా సదస్సులో సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి లింక్డ్ ఇన్ పోర్ట్ ఫోలియో కలిగి ఉండాలని, పొందిన శిక్షణ సర్టిఫికెట్స్, చేసిన ప్రాజెక్ట్స్, సాధించిన ఇంటర్న్షిప్స్ వంటి వివరాలను అంతర్జాలంలో ఉంచాలని తద్వారా ఉద్యోగ సంస్థలకు తమ వివరాలు అందుబాటులో ఉండగలవని సూచించారు.లింక్డ్ఇన్, గిట్, గిట్ హబ్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థులు తప్పక కలిగి ఉండాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు అకౌంట్ తయారి, ఉద్యోగ, ఇంటర్న్షిప్ అన్వేషణలపై లింక్డ్ ఇన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులందరితో ప్రోఫైల్ ఖాతాలు తెరిపించి వారి వ్యక్తిగత వివరాలను ఎలా నమోదు చేయాలో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అందించగలిగామని తెలిపారు.ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం ఓ కుగ్రామం లా మారిందని, ఎక్కడి నుంచైనా ఎవరి నైనా సులువుగా తెలుసుకోగలమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఉద్యోగ సంస్థలు అభ్యర్థులను ఎంపికచేసే విషయంలో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన వివరాలను గమనిస్తారని కనుక విద్యార్థులు తమ సర్టిఫికెట్స్,ఇంటర్న్షిప్, ప్రాజెక్ట్స్ ఎప్పటికపుడు ఇంటర్నెట్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐలెర్న్ సంస్థ సి.ఒ.ఒ.శ్రీరామ్,హెచ్.ఆర్.మేనేజర్ జె.రేణురామన్,బి.డి.యమ్.యస్.కె. మన్సూర్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా మురళిమోహన్, కోఆర్డినేటర్ పి.అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు,టి.పి.ఒ.యన్.సవిత,కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ అభియాన్




**నేలకొండపల్లి. సెప్టెంబర్. 13. ( ప్రజా జ్యోతి ):** నాచేపల్లి గ్రామ పంచాయతి నందు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా.సన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాల గురించి వివరించడం,జరిగింది.వల్నరబుల్ పాపులేషన్ 60,సం11లు పైబడిన వారుషుగరు వ్యాధిగ్రస్తులు.బిపి మందులు వాడేవారు.సం..ల తరబడి మందులు వాడిన వారు.3 సం:తరబడి మందులు వాడిన కుటుంబ సభ్యులు.పోగాత్రాగేవారు. ఆల్కహాల్ అలవాటు ఉన్నావారు.ఆయాసం నీరసం,అలసట ఉన్న వారు క్రమం తప్పకుండ ప్రతి 3 నెలలకు ఒక్క సారి కళ్ళ (తెమడ పరీక్ష చెయించు కోవాలి.వీరేకాకుండా టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు వాచిన వారు,జ్వరం, వచ్చినవారు.ఆకలి సరిగా లేని,వారు,బరువు,తక్కువగా,ఉన్న వారు.కళ్ళె నమూన పరీక్ష చేయించుకోవాలి అని సూచించారు.ఈ సమావేషంలో,52.మందికి,కళ్ళెనమూన శాంపిల్స్ సేకరించారు. గ్రామస్తులకు కళ్ళేన మున పరీక్షలు ఉచితం మరియు వ్యాధినిర్ధార జరిగిన 6 నెలకు మందులు ఉచితం, మందులు వాడుతున్నారు. ఆర్థిక పోషకాహార భత్యం క్రింద నెలకు 1000/– 16030 కాలాలో జను చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిబి.నోడల్ అధికారి.బి విరగ్నేగాలు.టిబి.చికిత్స సూపర్ వైజిన్.దేవర్యాటిచి,తాబ్ సూపర్ వైజర్. జి.వంహేష్,కార్యకర్తలు పాల్గోన్నారు.


## లియా ప్రింట్స్ అండ్ రెజిన్ గిఫ్ట్ స్టోర ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ముస్తఫా నగర్ లో ఏర్పాటుచేసిన లియా ప్రింట్స్ అండ్ రెజిన్ గిఫ్ట్ స్టోర్ ప్రారంభం సందర్భంగా షాపుకు విచ్చేసిన రియాల్టర్ సయ్యద్ షఫీ ఈ మధ్యకాలంలో ఖమ్మం అర్బన్ మండలం ఇల్లందు రోడ్ లో పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ లో సయ్యద్ అబ్బాస్ శ్రేయ షఫీ తాత పేరుతో సొంత నిధులతో చాలా పెద్ద మసీదు నిర్మించారు అందులో చాలా చక్కగా ఇంటీరియల్ డెకరేషన్ చేయించారు.మానవ జీవితం మానవుడు భూమి మీద ఉన్నంతవరకు ఈ మసీదు గుర్తుండిపోయేలా చేసిన సయ్యద్ షఫీకి అల్లా యొక్క దయ కృప ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉండాలని ఖమ్మం కార్పొరేషన్ టిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మాజీ సభ్యులుముస్తఫా నగర్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో ముస్తఫా నగర యూత్ నాయకులు ఎస్ కే ఇలియాస్ అజ్జుఅజుముద్దీన్ జాకీర్ లియా హత్ అలీ ఇమ్రాన్ ఆమీన్ ఎస్కే లాల్ అహ్మద్ తదితరులు శాలువాతో సత్కరించడం జరిగింది.

## కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్

**కారేపల్లి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం జాతీయ హిందీ దివస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ ఓ మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీ అందరూ నేర్చుకోవాలి వాడుక భాషలో మార్చుకోవాలి అని సూచించారు. ఇంటికి సంబంధించిన నాటికలు పాటలు క్విజ్ పోటీలు ఉపన్యాసాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహిని సుల్తానా, సిహెచ్ ఝాన్సీ,ఎం. శాంతి, జి. విజయ, మమత, ఎం. విజయలక్ష్మి ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహావీరయోధుడు "సోయబ్ ఉల్లాఖాన్" కి ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

- **బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**
- **బిజెపి జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో బీజేపీ నేతలు మహావీర యోధుడు సోయబ్ ఉల్లాఖాన్ కి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పరాక్రమంగా పోరాడి ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నూరిపోసిన మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామంలోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. సెప్టెంబర్ 17న కేంద్రం అధికారికంగా నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా వీర యోధుల స్మారక స్తూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్, బిజెపి నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు,రవి,రాథోడ్,వీరు గౌడ్, హట్యా నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, నకిరికంటి భద్రం, మేగడ గోపి, ఇందూరి మహేష్, ఉపేందర్ రెడ్డి, నల్లగట్టు ప్రవీణ్, షరీఫుద్దీన్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్ (పాలేరు బీజేపీ మాజీ అసెంబ్లీ అభ్యర్థి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుబ్లేడు గ్రామ ప్రజలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడపా అనిల్ చౌదరి చేతుల మీదుగా చెక్కు పంపిణీ



**తల్లాడ, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన కళ్యాణలక్ష్మి చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ శనివారం తల్లాడలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారునీ చెక్కును కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేషుల రవి, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, గాంధీ, గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సైడ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు



**కారేపల్లి,సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)లో నూతనంగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు శనివారం ప్రతిపాదనలు రూపొందించారు.గత నెల 28వ తేదీన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ లు స్థానికుల అభ్యర్థన మేరకు గ్రామంలో పర్యటించి డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు.సైడ్ కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయ ప్రతిపాదనలను సంబంధిత అధికారులతో రూపొందించి తనకు పంపించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీపీ ముత్యాల సత్యనారాయణకు సూచించారు. దీంతో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ)రాజ శేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లు కారేపల్లి క్రాస్ రోడ్ ను సందర్శించి సైడ్ కాలువలకు కొలతలు వేశారు.సంబంధిత ప్రతిపాదనను ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బానోతు రాందాస్,మాజీ వార్డు సభ్యుడు సిద్ధంశెట్టి నాగయ్య,బిఆర్ఎస్ యూత్ నాయకులు షేక్ సైజన్,సురభి సాగర్, షేక్ పెద్ద పాష,గ్రామ పెద్దలు కంసాని వెంకన్న,అనుముల నర్సయ్య,సైజన్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణలో అటవీశాఖ,పోలీస్ శాఖల ధైర్యవంతమైన సమన్వయ చర్యలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా, కొనిజర్ల సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్ లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూములు మరియు కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు అక్రమ ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారం అందింది. ఈ భూములు మాత్రమే కాదు, వాటిలో ఉన్న జీవ వైవిధ్యం, వన్యప్రాణులు మరియు భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి సంపద కూడా తీవ్రమైన ముప్పును ఎదుర్కొన్నాయి.ఈ పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు.ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షితంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు.ఈ ఘటన అడవుల రక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది చూపిన నిబద్ధత, ధైర్యసాహసం మరియు త్యాగంకు ప్రతీక. పోలీస్ శాఖ కూడా వెంటనే సహకరించి ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది.గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా మరియు అలవాటైన అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది.ప్రస్తుతం జిల్లాలో చాలా అడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, పగలు–రాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియా మరియు హ్యాబిట్యుయల్ అఫెండర్స్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి గారు పేర్కొంటూ "ప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు,వన్యప్రాణులు మరియు జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయి" అన్నారు.ఈ సంఘటన ప్రభుత్వ ఆస్తులు, వనరులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి అటవీ శాఖ మరియు పోలీస్ శాఖలు ఐక్యంగా చూపిన ధైర్యసాహసానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.

# ముగ్గురు మంత్రులు ఉన్న రైతన్నలకు తప్పని యూరియా కష్టాలు

- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.
- రైతులకు తక్షణమే యూరియా అందించాలి
- రైతులకు పంట బోనస్ అందించాలనిమండల కేంద్రంలో నిరసన.
- ఏచూరి, చిర్రావూరి లకు నివాళులు.




**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా రైతన్నలకు జిల్లాలో యూరియా కష్టాలు తప్పడం లేదని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం నుండి కూసుమంచి ప్రధాన రహదారి, నేలకొండపల్లి రోడ్డు వెంబడి రైతులతో కలిసి సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖాళీ యూరియా బస్తాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... రైతులు వరి నాట్లు వేసిన దగ్గర నుండి నేటి వరకు రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారని, రైతుల నుంచి వేసంగి పంటలను కొనుగోలు చేసిన సంధ్య రకం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఆ బోనస్ రైతులకు అందలేదని, మండలంలో రైతులకు సుమారు 6 కోట్ల బోనస్ డబ్బులు రావాలని వాటి కోసం రైతులు ఎదురుచస్తున్నారని, జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో రైతన్నలకు యూరియా కష్టాలు తీరడం లేదని, మండలంలో రైతులకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన ధాన్యంకు బోనస్ బకాయిలను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలని యూరియాను రేషన్ లా కాకుండా రైతులకు పంటలకు సరిపడేలా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేక యూరియా సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు యూరియాను అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో రైతులకు ఏమాత్రం యూరియా అందడం లేదని ఇది ముగ్గురు మంత్రులకు సిగ్గుచేటు అని అన్నారు.పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా యూరియా కోసం సబ్ సెంటర్లు, సొసైటీల దగ్గర తెల్లవారుజామున నుండే క్యూ లైన్లు కట్టి, కూపన్లు తీసుకోవడం ఒక ఎత్తు అయితే, తర్వాత యూరియా బస్తాలు తీసుకోవడం మరో కష్టంగా మారిందని రైతులు వ్యవసాయ పనులు వదిలి పెట్టి యూరియా కోసం పంటలను పట్టించుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని, దీంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆయన విమర్శించారు.

> విప్లవ ధృవతార ఏచూరి చిర్రావూరి.

ఏచూరి, చిర్రావూరి లకు నివాళులు భారత విప్లవోద్యమ ధ్రువతార సీతారం ఏచూరి, చిర్రావూరి లక్ష్మీనారాయణ ల ఆశయాలను ముందు తీసుకెళ్లాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు.మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో శనివారం సిపిఎం అఖిలభారత మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఖమ్మం మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్రావూరి లక్ష్మీ నారాయణ లకు వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏచూరి,చిర్రావూరి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్తమాన భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన అతి కొద్ది రాజకీయ నాయకుల్లో సీతారాం ఏచూరి ఒక్కరిని తెలిపారు. అలాగే భారత స్వతంత్ర ఉద్యమంలో, ఎమర్జెన్సీ రోజుల్లో ఎన్నో కష్టాలను అనుభవించి, కమ్యూనిస్టు పార్టీ తన కుటుంబం గా పార్టీ కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి, ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలను నిర్మించి, ప్రజల కోసమే నిరంతరం శ్రమించిన వ్యక్తి ,35 సంవత్సరాలు ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన వ్యక్తి చిర్రవూరి ఆశయాలను పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యద ర్శి తోటకూరి రాజశేఖర్ సిపిఎం మం డల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి,బిక్కసాని గంగాధ ర్,కర్ణబాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, వీరారెడ్డి, జవ్వాజి శ్రీను, బాబు,వెంకటయ్య, శేషయ్య, సురేష్, ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జి కార్తీక్, ఆఫీస్ సెక్రటరీ ప్రసాద్,సిపిఎం పలు గ్రామాల కార్యదర్శులు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** కూసుమంచిమండలంలోనికూసుమంచి,మునిగేపల్లి,నేలపట్లకోక్యాతండా,గట్టుసింగారం, పెరకసింగారం, జక్కపల్లి ఎస్సీ కాలనీ, మంగళ్ తండా, భగత్ వీడు నాయకన్ గూడెం ,నరసింహులగూడెం, పాలేరు, ఉడతలుగూడెం,గైగోలపల్లి, పోచారం, కిష్టాపురం, ముత్యాల గూడెం,ధర్మ తండా, లోక్య తండా, గంగ బండ తండా, గురువాయి గూడెం గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, . సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మహమ్మద్ అఫీజుద్దీన్, నేలకొండపల్లిమార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి బొంగా నాయక్, జ ర్పుల శ్రీను నాయక్, అంతోటి వెంకన్న కొండా మహిపాల్ ,మహమ్మద్ రఫీ,శేఖర్ రెడ్డి , సోషల్ మీడియా గోకినపల్లి గోపి, బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలి

- నమూనా బ్యాలెట్ ద్వారా కార్మికుల అభిప్రాయ సేకరణ

**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి):** సింగరేణి వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మికులకు సొంత ఇంటి కల పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని శనివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ నాయకులు ముత్యాల కార్తీక్,గాదె సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది ఒక కల అని,ప్రతి ఒక్క కార్మికుడికి రిటైర్మెంట్ తర్వాత సొంత ఇల్లు ఉండటం లేదని ,పదవి ఉన్నంతవరకు ఎంతో గౌరవంగా ఉన్నటువంటి కార్మికులు పదవి విరమణ తర్వాత కూడా అదేవిధంగా ఉండాలని, సొంత ఇల్లు కట్టుకోవడానికి రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ సరిపోక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 60 సంవత్సరాలు పాటు కష్టపడి విశ్రాంతి తీసుకునే సమయంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తం ఇంటికి పెట్టవలసి వస్తుందని,చిన్న ఉద్యోగం చేసుకునే జీవనం గడుపుతున్నామని,ఇది చాలా బాధాకర విషయం అని అన్నారు. కార్మికులు పదవులో ఉన్నంతకాలం ఎంత సంతోషంగా ఉన్నారో, పదవి విరమణ తర్వాత కూడా అదే సంతోషంగా ఉండాలని తన రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి కంపెనీ కి తన జీవితాన్ని దారపోసిన కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేయవలసిందిగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి మరియు కిష్టారం ఓసి నాయకులు మంగరాజు, దుర్గాప్రసాద్, సుధాకర్ , మాచర్ల స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

- యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మాస శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు, చిత్రాలేఖనం, స్వచ్ఛ భారత్, నమో మారథాన్, దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 02 న మహాత్మా గాంధీగారికి, లాల్ బహదూర్ శాస్త్రి గారికి నివాళులు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం, సందీప్, శరత్, సంతోష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు స్టేట్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన సిఐ ఉస్మాన్ షరీఫ్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం ఫోటో & వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 20 21వ తేదీలలో హైదరాబాద్ నర్సింగ్ కన్వెన్షన్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో బ్రోచర్ల ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ శనివారం ఉస్మాన్ షరీఫ్ మండల పోలీస్ స్టేషన్ నందు, సిఐ ఉస్మాన్ షరీఫ్, చేతుల మీదుగా ఆవిష్కరించటం జరిగింది. మండల మాజీ అధ్యక్షులు భూక్య బాలాజీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఈ ఫోటో ట్రేడ్ ఎక్స్ పోలో కొత్త టెక్నాలజీ కొత్త కెమెరాలు, సోనీ,పానాసోనిక్,కెనాను లుమిక్స్ ఎడిటింగ్ లో కొత్త కొత్త సాఫ్ట్వేర్లు వస్తున్నాయి కావున మన సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు భూక్యా భాష ప్రధాన కార్యదర్శి ఎస్కే యాసీన్,ట్రెజరర్ గుగులోత్ మంగీలాల్, గౌరవ అధ్యక్షులు జూకంటి భద్రయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆకుల రాంబాబు వైస్ ప్రెసిడెంట్ జగదీష్ ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా ఇం చార్జ్ ఆడెపు హనుమంతరావు , కన్వీనర్ పెంట్యాల రాంబాబు ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి వన్నారపు సంగమయ్య భూక్య గణేష్ నల్లగట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కొనకళ్ళ సుధారాణి



**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి) :** పేద కుటుంబాలకు సుధా హెర్బల్ చారిటబుల్ ఫౌండర్ అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. వారికి నెలకు సరిపడా నిత్యవసరాలను వితరణగా అందించారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన సుజాత, రాజీవ్ కాలనీ కి చెందిన గోపి కుటుంబాలు పేదరికంతో మగ్గిపోతున్నాయి. ఇందులో సుజాత కు మానసిక స్థితి అంతగా ఉండదు. పైగా పేదరికం కావడంతో ఇల్లు గడవక ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు గోపికి తలకు బలమైన దెబ్బ తగలడంతో తరచూ ఫిట్స్ వస్తున్నాయి. గోపి దంపతులకు ఐదుగురు పిల్లలు. గోపి ఇటీవల పనిచేస్తుండగా ఫిట్స్ రావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటినుంచి అతడు పనికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.ఫలితంగా ఇల్లు గడవడం లేదు. పస్తులు ఉండే స్థితికి చేరుకున్నారు. సుజాత, గోపి కుటుంబాల దుస్థితి తెలుసుకున్న సుధారాణి శనివారం వారి వారి గృహాలకు వెళ్లారు. వారి పరిస్థితి చూసి వెంటనే నెలకు సరిపడా బియ్యం నిత్యవసరాలు అందించి వచ్చారు.